అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 19 మార్చి 2023 పేజీలు : 04

# తెలుగుదేశం పార్టీలో ఆనందహేల

- పట్టభద్రుల స్థానం నుంచి రాంగోపాల్‌రెడ్డి విజయం
- 7,543 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థిపై గెలుపు
- ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద బాణాసంచా పేల్చిన టిడిపి శ్రేణులు
- చివరి క్షణంలో వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఓటమి
- టిడిపి గెలుపులో కీలకంగా మారిన పిడిఎఫ్, బిజెపి అభ్యర్థుల రెండవ ప్రాధాన్యతా ఓట్లు



ఎమ్మెల్సీగా గెలుపొందిన టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం (కడవ-అనంతవురం-కర్నూలు) ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. టిడిపి, వైసీపీ అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఉత్కంట భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో చివరకు 7,543 ఓట్లతో టీడీపీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి వైసిపి అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డిపై విజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో టిడిపి విజయం సాధించడం విశేషం. టిడిపి అభ్యర్థి విజయానికి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రకు చెందిన 2వ ప్రాధాన్యత ఓట్లు లెక్కించడం ద్వారానే టిడిపికి అనూహ్య విజయవం లభించింది. బిజెపి, పిడిఎఫ్ అభ్యర్థుల రెండో విడత ఓట్ల లెక్కింపు జరిగే వరకు అంటే.. 44 మందిని ఎలిమినేషన్ చేసే వరకు వైసిపి అభ్యర్థి మెజార్టీలో ఉన్నారు. చివరిలోనే అనూహ్యంగా వైసీపీ వైపు ఉన్న విజయం టిడిపి వైపు మారిపోయింది. ఓట్ల లెక్కింపులో చివరకు టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 1,09,781 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 1,02,238 ఓట్లు లభించాయి. దీంతో 7543 ఓట్లతో రాంగోపాల్‌రెడ్డి గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రకటించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి 49 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటంతో బ్యాలెట్ పేపర్లు కూడాచాలా పెద్దగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు జాప్య మవుతూ వచ్చింది. గురువారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శనివారం రాత్రి 8గటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తి అయింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోటీల్లో పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజు 3వ స్థానంలో నిలవగా, బిజెపి మద్దతుతో పోటీ చేసిన రాఘవేంద్ర నాల్గవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో తొలి విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు శనివారం తెల్లవారు జామున పూర్తి అయింది. తొలివిడతలో 11 రౌండ్లు ఎంచిన తర్వాత కూడా వైసీపీ అభ్యర్థికి దాదాపు 2వేలు మెజార్టీ వచ్చింది. మొదటి నుంచి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మెజార్టీ వచ్చింది. రెండో విడతలో 46వ అభ్యర్థి ఎలిమినేన్ వరకు వైసీపీ అభ్యర్తికే మెజార్టీ ఓట్లు ఉన్నాయి. 47వ ఎలిమినేషన్ కింద బిజెపి అభ్యర్థి రాఘవేంద్ర ఓట్లు లెక్కించినప్పుడు వైసిపి అభ్యర్థికి 98,886 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థికి 99,895 ఓట్లు లభించాయి. ఆ విధంగా బిజపి అభ్యర్థి రాఘవేంద్రకు సంబంధించి రెండో విడత ఓట్ల లెక్కించడం ద్వారా 1009 ఓట్లు టిడిపికి వచ్చాయి. దీంతో అప్పటికే వైసీపీకి ఉన్న మెజార్టీని దాటివేసి మిగతా 4 లో




# అలుపెరుగని యోధుడిలా జన ప్రభంజనం నడుమ సాగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర

- జన ప్రవాహం, టీడీపీ శ్రేణులతో హోరెత్తిన 46వ రోజు హోరెత్తిన యువగళం
- మాజీ ఎమ్మెల్యేలు అత్తారు చాంద్‌బాషా, కందికుంట వెంకటప్రసాద్‌ల ఆధ్వర్యంలో లోకేష్‌కు జన నీరాజనాలు



నారా లోకేష్ వెంట నడుస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



ముఖాముఖిలో మాట్లాడుతున్న లోకేష్, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట, అత్తారు



జన ప్రవాహంతో హోరెత్తి పసుపు మయమైన యువగళం పాదయాత్ర

**కదిరి, మార్చి 18 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం చీకటి మానెంపల్లి నుంచి ప్రారంభమైంది. తనకల్లు మండలం చీకటి మానెపల్లిలో ఉదయం 9:15 గంటలకు ప్రారంభమైన యువగళం పాదయాత్ర కు మహిళలు, రైతులు, ప్రజలు మంగళ హారతులు పట్టారు. ఎక్కడ చూసినా మిగతా 4 లో

# ఫలించని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రాంగం

**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో**

వైసిపి నేత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనంతపురం జిల్లాకు రెండు మూడు సార్లు వచ్చి ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇటు టీచర్స్ ఎమ్మెల్సీలోనూ, అటు పట్టభద్రుల ఎమ్మెల్సీలోనూ వైసీపీ గెలవాల్సిందేనని దిశ నిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. స్వయంగా మంత్రి పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సన్నిహితునిగా పేరున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేరుగా రంగంలోకి దిగడంతో అనంతపురం, సత్యసాయి జిల్లాలో ఎమ్మెల్యేలు, ఇతర నియోజకవర్గ మండల నాయకులు వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా జోరుగా ప్రచారం చేశారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలోని అనంతపురంతోపాటు కడప, కర్నూలులో కూడా వైసీపీ నాయకులే కీలకంగా పని చేశారు. పని చేసినప్పటికీ పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి విజయం సాధించడం చర్చనీయాంశంగా మారింది. పట్టభద్రులు, టీచర్లు, ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉండటం వల్లే మిగతా 4 లో



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# టిడిపిది అనైతిక విజయం

- ప్రజా మద్దతు వైసిపికే..! - కౌంటింగ్ అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తాం
- వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయవం అనైతిక విజయం అని వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డిలు విమర్శించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్ అనంతరం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు ప్రతి రౌండులోనూ వైసీపీ అనుకూలంగా ఓటర్లు అందించారన్నారు. అయితే కౌంటింగ్ మిగతా 4 లో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రాయదుర్గం వ్యవసాయ అధికారి ఏడి లక్ష్మనాయక్


తడిసిన పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, మార్చి 18 ప్రభాతవార్త** : మండల పరిధిలోని గోవిందవాడ, బొల్లనగుడ్డం, కల్లుహోళ్ల గ్రామాలలో శుక్రవారం అకాల వర్షాలకు దెబ్బతిన్న మిరప, మొక్క జొన్న, పత్తి పంటలను శనివారం రాయదుర్గం వ్యవసాయ అధికారి ఏడి లక్ష్మనాయక్‌లతో పాటు ఉద్యాన వన అధికారి దస్తగిరి పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులు ఆర్‌బికెలలో నమోదు చేసుకోవాలని తడిసిన మిరప కుళ్లిపోయ కుండా క్రిమి సంహారక మందు బయోపిస్టన్ నీటిలో కలిపి పిచికారి చేస్తే పంట కుళ్లిపోదన్నారు. శనివారం నుంచి వరుసగా నాలుగురోజులు వర్షాలు వచ్చే అవకాశం ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు రైతులకు తెలియజేశారు. వారితోపాటు రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.


గాలివానకు నెలకొరిగిన మొక్క జొన్న పంట

## టిడిపి గెలుపు జగన్ అరాచక పాలనకు చెంప పెట్టు

- సీమ గళానికి జీవం పోసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు
- ఉమా మహేశ్వరనాయుడు


విజయోత్సాహంలో టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు జగన్ అరాచక పాలనకు చెంప పెట్టు లాంటిదని శనివారం 2023న అపంతురం కౌంటింగ్ కేంద్రం దగ్గరలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు సహకరించి సీమ గళానికి జీవం పోసిన ఓటర్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో 2024 సంవత్సరంలో జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదుఏశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన టిడిపి బలపర్చిన అభ్యర్థుల భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచెర్ల శ్రీకాంత్, చిరంజీవిరావ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తగిన విధంగా కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తేదేపాలో అంబరాన్ని అంటిన సంబరాలు

-ఇది ప్రజాతీర్పే మండల కన్వినర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం మార్చి 18 ప్రభాతవార,** : తెదేపా అభ్యర్తి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎంయల్సి అభ్యర్తి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయంతో బ్రహ్మసముద్రం మండల వ్యాప్తంగా అంబరాన్ని అంటిన సంభరాలు గ్రామస్తాయిలో తెదేపా కార్యకర్తలు బాణాసంచాలో సంబరాలు జరుపుకొన్నారు.తెదేపా అభ్యర్తి గెలుపుపై మండల కన్వినర్ వార్తతో తను మాట్లాడుతూ ఇది ప్రజావిజయం 2024 ఎన్నికలకు ఈ ఎన్నికలు విజయసోపానాలేనని అన్నారు.వైసీపిపై వెతిరేకతను పట్టబద్రులు ఓటుతో తెలియజేశారని తెదేపా విజయానికి దోహదపడిన పట్టబద్రులకు అయన కృతజ్నతలు తెలిపారు.తెదేపా ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధిని ఓటుద్వారా తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు

## ప్రజాపంపిణీ అధికారులకు పట్టదా....?

**బ్రహ్మసముద్రం మార్చి 18 ప్రభాతవార్త,** : ప్రజా పంపిణీ అధికారులకు పట్టాదా అని బ్రహ్మసముద్రం మండలకేంద్రంలోని యస్‌సికాలని,బీసికాలని ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులను ప్రశ్నించారు. మండలకేంద్రంలోని ఎఫ్‌పిషాప్ 01లో 52 మంది లబ్దిదారులకు స్టాక్ రాలేదని సీయస్‌డీటీని ప్రవీణ్‌కుమార్‌ను ఈ విషయంపై వివరణకోసం మండల రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి ఫోన్‌చేసి ప్రశ్నించగా నీవెవరు నాకుతెలియదు అన్నారని గోపాల్‌రెడ్డి అన్నారు ప్రజలకు ఇబ్బందిపై ప్రశ్నిస్తే అధికారులు స్పందించరని సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు.ఈ విషయంపై సీయస్‌డీటి ప్రవీణ్‌కుమార్ వివరణకోరగా ఈ నెల 19,20 తేదీలోపు మిగిలిన వారికి ప్రజాపంపిణీ చేస్తానని వివరణ ఇచ్చారు

## ఈ నెల 20న కళ్యాణదుర్గంలో 16వ విడత ప్రజావేదిక

**బ్రహ్మసముద్రం మార్చి 18 ప్రభాతవార్త,** : ఈ నెల 20న కళ్యాణదుర్గంలో 16వ విడత ప్రజావేదిక నిర్వహించనున్నట్టు ఏపిఓ అప్పస్వామి తెలిపారు.మండలంలో సామాజిక తనికీ బృందం 16వ విడత 01-04-2021నుండి 31-03-2022 అర్థిక సంవత్సరంలో 16 గ్రామ పంచాయితీలలో ఉపాదిహామి,సామాజిక ఫెన్సన్ తదితర కార్యక్రమాలద్వారా జరిగిన పనులకు 19 తేదివరకు సామాజిక బృందం నిర్వహించిన తనికీలకు సంభందించిన నివేదికను వెల్లడించనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం ఏపిడి కార్యాలయం కళ్యాణదుర్గంలో జరుగుతుందని వెల్లడించారు

## యోగాతోనే మానసిక ఉల్లాసం డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం మార్చి 18 ప్రభాతవార్త,** : యోగాతోనే మానసిక ఉల్లాసం సాధ్యమని డాక్టర్ రాజేష్ కుమార్ అన్నారు.మండల కేంద్రం లోని మండల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో యంయల్‌హెచ్‌పిలతో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ యంయల్‌హెచ్‌పి సల్మా యోగా శిక్షణ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో యంయల్‌హెచ్‌పీలురోజా,శైనీ, నాగమణి,దీపిక,లక్ష్మీదేవి, లక్ష్మీ, ఉపేంద్రా,సువర్ణ పాల్గొన్నారు


యోగా శిక్షణ ఇస్తున్న దృశ్యం

## అకాల వర్షంతో బోరంపల్లి గ్రామంలో పశువుల పాకపై పడ్డ చెట్లు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త** : అకాల వర్షం రావడంతో మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో పశువుల పాకపై చెట్లు పడ్డాయి. దీంతో రెండుఎద్దులు, ఆవులకు తృటిలో ప్రమాదంతప్పింది. ఇదేకాక మొక్క జొన్న పంటలు నేలకొరిగాయి. ఇంకా వివరాలుతెలియాల్సి ఉంది..


పడిపోయిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం →

## టిడిపి శ్రేణులు సంబరాలు


బాణసంచా పేల్చుతున్న టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త** ఎంఎల్‌సి ఎన్నికల్లో మూడు స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకోవడంతో శనివారం ఆ పార్టీ నాయకులు హిందూపురం పట్టణంలోని ఎన్‌టిఆర్ కూడలి వద్ద బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను పట్టభద్రులు ఓటు ద్వారా తిప్పికొట్టారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చగడ్డి తిని నిరసన తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు


నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

**చిలమత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త** : గ్రామ పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు, సబ్బు, నూనె, చెప్పులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు పచ్చగడ్డి ప్లేట్లలో పెట్టుకుని తిని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇఒఆర్‌డి సుహాసినికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులు దాదాపు 80 మంది పనులు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులుగా వున్న వారికి 12 నెలల నుండి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు మురుగుకాలువల్లోని మురుగు, మలమూత్రాలను,తడిచెత్త, పొడిచెత్త వేరు వేరు చేసి గ్రామాన్ని శుభ్రంగా వుంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులకు జీతాలు అందకపోవడంతో వారి కుటుంబ పోషణ భారమైందన్నారు. జీతాలు లేక కుటుంబంలో వున్న భార్య, పిల్లలు పస్తులు వుంటూ ఎవరూ అప్పులు కూడా ఇవ్వకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. కావునా వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, గ్రామ పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు ఆదమూర్తి, లోకేష్, లక్ష్మినారాయణ, మూర్తి, నరసింహప్ప, ఆది, లక్ష్మమ్మ, నారాయణమ్మ, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో విజయంపై టిడిపి సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**చిలమత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో టిడిపి మద్దతుదారుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించడంతో మండలంలోని టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి జై ఎన్‌టిఆర్ జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులకు ఓటు వేసి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రంగారెడ్డి, నాయకులు అశ్వర్థప్ప, సందీష్, మల్లి, ముద్దన , బ్రహ్మ, శ్రీనివాసరెడ్డి, మూర్తి, బయపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఉచిత పరీక్ష

**లేపాక్షి, మార్చి 18 ప్రభాతవార్త** : హిందూపురం భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు లేపాక్షి మండల విద్యాధికారి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వతేదీన దివ్యాంగులకు వివిధ రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. వివరాలకు కమలమ్మ 6281834232, పవన్ 6300616106కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

## లేపాక్షిలో టిడిపి నాయకులు విజయోత్సవ ర్యాలీ


విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**లేపాక్షి, మార్చి 18 ప్రభాతవార్త** : పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించడంతో టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరు రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయప్ప నివాసం నుండి స్థానిక బస్టాండ్, నంది విగ్రహం వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జయప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకుల అరాచకాలు, ఆక్రమణలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వానికి పట్టభద్రులతో పాటు ఉద్యోగులు కూడా దూరమయ్యారని అందుకు నిదర్శనం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలే అని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి ఎంఎల్‌సి ఎన్నికలే నాంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, నాగలింగారెడ్డి, మాలక్క, మారుతిప్రసాద్, సదాశివారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, రమేష్‌గౌడ్, ఎన్‌బికె మూర్తి, చాకలి రవి, తిమ్మిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో టీడీపీ నాయకుల సంబరాలు

**తాడిమర్రి, మార్చి 18 ప్రభాతవార్త** :ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఊహించని రీతిలో విజయదుందుబి మోగించడంతో ఆ పార్టీ నాయకులు శనివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. వర్షం వస్తున్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు మెయిన్ బజారులో సందడి చేశారు. బాణా సంచాలు పేల్చుతూ మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం కావడం, ప్రజల్లో మార్పుకు ఇదొక నాంది అని మండల టీడీపీ నాయకులు ఏకపాదంపల్లి కూచి రాము అన్నారు. బిసి సెల్ నాయకులు ఆత్మకూరు శ్రీనివాసులు, పెద్దకోట్ల ఆనంద్, భాస్కర్‌గౌడ్, దుర్గా, సాంబ, రవీంద్రరెడ్డి తదితర కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. పరిటాల నాయకత్వం వర్ధిల్లాలంటూ మెయిన్ బజారులో నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తాం

**బత్తలపల్లి, మార్చి 18 ప్రభాతవార్త** : ప్రమాదాలకు కారణం కాకుండా డ్రైవింగ్‌పై ఆటో డ్రైవలకు అవగాణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్‌ఐ శ్రీహర్ష తెలిపారు. శనివాఆరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదం అత్యంత దురదృష్టకరమన్నారు. అటువంటి ప్రమాదాలు జరగకుండా వుండేలా, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించేలా ఆటో, చిన్నపాటి వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రమాదాలు జరిగితే తాను ఒక్కడినే నష్టపోవడమే కాక ప్రయాణీకులు, కుటుంభ సభ్యులు నష్టపోతారన్న విషయాలు వివరిస్తామన్నారు. ఎకున్కవగా ప్రమాదాలు జరిగే ప్రదేవాలను గుర్తించి నోటీసు బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

## రెండోరోజు కొనసాగిన శ్రీ సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సమ్మె

-పెద్ద కౌకుంట్లలోని పంప్‌హౌస్‌వద్ద నిరసన తెలిపిన కార్మికులు


కౌకుంట్లలోని శ్రీ సత్యసాయి మంచి నీటి పథకం పంప్‌హౌస్‌వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

**ఉరవకొండ, మార్చి 18 ప్రభాతవార్త** : నవంబర్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘంతో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్య సాయి మంచినీటి పథకం కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండో రోజు కొనసాగింది. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని శ్రీ సత్యసాయి మంచినీటి పథకం పంప్‌హౌస్‌వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యూటీ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్‌ఐ, బకాయిపడద్ద వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణ, శీనప్ప, మల్లన్న, సూరి, ధనుంజయ, ఎర్రిస్వామి తదితరులు పాల్గొనగా కార్మికులకు గ్రామస్థులు సంఘీభావం తెలిపారు.

## బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో వైద్య శిబిరం

-విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన డాక్టర్ సాహితి

వార్త ప్రభావం


బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో నిర్వహించిన వైద్య శిబిరంలో బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సాహితి

**ఉరవకొండ, మార్చి 18 ప్రభాతవార్త** : పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా।।బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో శనివారం ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి పీపీ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థినులకు డాక్టర్ సాహితి బృందం వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసింది. శనివారం 'వార్త'లో "అంబేద కర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థినులకు జ్వరా లు" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడంతో అధికారులు స్పందించారు. వైద్య శిబిరంలో డాక్టర్ సాహితి విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బందికి హెచ్3ఎన్2 ఇన్ఫ్లూయంజా వ్యాధి లక్షణాలు తూర్పి తెలియజేస్తూ గొంతు నొప్పి, జ్వరము, చలి, ముక్కు నుండి నీరు కారడం, వాంతులు, కొద్ది మందిలో ఆయాసం వస్తుందని వివరించారు. ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలన్నారు. వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా తరచూ చేతులను శుభ్రపర్చుకోవడం, నోరు, ముక్కు కప్పేలా మాస్కులు ధరించడం, దగ్గినపుడు, తుమ్మినపుడు చేయి అడ్డుపెట్టుకోవడం, గుంపులకు దూరంగా ఉండటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.భారతి, వైస్ ప్రిన్సిపాల్ యం.జయమ్మ, పట్టణ ఆరోగ్య సిబ్బంది నిమ్మల వెంకటేష్, మోతీలాల్ నాయక్, హెల్త్ ప్రొవైడర్ సులోచన, ఆశా కార్యకర్త మేరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరొకరికి పునర్జన్మ


రక్తదానం చేస్తున్న దృశ్యం

**గుంతి, మార్చి 18 ప్రభాతవార్త** : నవ సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందు కు రావాలని తద్వారా మరొకరికి పునర్ జన్మ ప్రసాదించిన వారవుతారని వక్తలు పేర్కొన్నారు. స్థానిక మహర్షి దయానందగురుకులంలో శనివారం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికిపైగా యువకులు రక్తదానం చేశారు. రక్తదాతలను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సయ్యద్‌షెక్షావలి, కరస్పాండెంట్ చలపతి, బిజెపి జిల్లా నేత తిమ్మారెడ్డి, సంస్థ సభ్యులు మాఫీర్, రాణాప్రతాప్, సునీల్, ఖాజా, వలి, షబ్బీర్, విద్య, వేదమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ టీచ్ స్కూల్ 25వ వార్షికోత్సవం


వేదికపై మాట్లాడుతున్న కరస్పాండెంట్ తిమ్మారెడ్డి

**రొద్దం, మార్చి 18 ప్రభాతవార్త** : మండల కేంద్రంలో శ్రీ టీచ్ హైస్కూల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం రొద్దం మండల శ్రీ టీచ్ హైస్కూల్ వ్యవస్థాపకులు ఆర్‌కె. అంజన్‌రెడ్డి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్‌కె. అంజన్‌రెడ్డి, ఎంపిపి చంద్రశేఖర్, సర్పంచ్ రూప, కెనరాబ్యాంకు మేనేజర్ ఎల్. వెంకటరమణ, రచయితల సంఘం సత్యసాయి జిల్లా జాబిలి చాంద్‌భాషా, జిల్లా హ్యూమన్ రైట్స్ పండిట్ జాన్ ప్రియనాథ్, హెడ్ కానిస్టేబుల్, నాగరాజులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీ టీచ్ హైస్కూల్ వ్యవస్థాపకులు ఆర్‌కె. అంజన్‌రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా శ్రీ టీచ్ హైస్కూల్ ను కొనసాగిస్తూ విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గత 25 సంవత్సరాలుగా మా హైస్కూల్‌లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు అనేక ఉన్నత పదవులు, మంచి ఉద్యోగాలు సాధించారన్నారు. 25 వ వార్షికోత్స వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులు, శ్రీ టీచ్‌లో విద్యను అభ్యస్తున్న విద్యార్థులు, అలాగే హైస్కూల్లో క్రమశిక్షణతో కూడిన విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్‌కె. అంజన్‌రెడ్డి, ఎంపిపి చంద్రశేఖర్, సర్పంచ్ రూప, కెనరాబ్యాంకు మేనేజర్ ఎల్. వెంకటరమణ, రచయితల సంఘం సత్యసాయి జిల్లా జాబిలి చాంద్‌భాషా, జిల్లా హ్యూమన్ రైట్స్ పండిట్ జాన్ ప్రియనాథ్, హెడ్ కానిస్టేబుల్, నాగరాజులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ లు గెలుపు వైపీపీ పతనానికి నాంది

- టిడిపి ఎమ్మెల్సీలు గెలుపు కోసం పట్టభద్రుల ఓటు తీర్పు ఆమోఘం- టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు విజయోత్సవ ర్యాలీ- 2024 లో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం
రొద్దం టిడిపి శ్రేణులు భారీ సంబరాలు


ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

**రొద్దం, మార్చి 18 ప్రభాతవార్త** : రాష్ట్రంలో టిడిపి తరుపు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటి చేసిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచెర్ల శ్రీకాంత్, వేపాడు చిరంజీరావు లు విజయం సాధించారు. అనంతపురం జెన్‌టియూలో కౌంటింగ్ హాల్లో హోరా హోరిగా ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు 16వ తేదీ నుంచి 18 తేదీకి ముగిసింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పట్టభద్రులు, ఉపాధ్యాయ, నిరుద్యోగ యువతి యవకులు ఓట్లు వేసి వైసీపీ పతనానికి నాంది పలికారని రొద్దం టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలిపించి శాసన మండలిలో గళం వినిపించే విధంగా ఓట్లు వేసిన పట్టభద్రులైన ఓటర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపొందిన శుభ సందర్భంగా రొద్దం మండల కేంద్రంలో శనివారం టిడిపి శ్రేణులు పార్లమెంటు మహిళా అధ్యక్షు రాలు సుబ్బరత్నమ్మ, నియోకవర్గ కమిటి అధ్యక్షులు చిన్నప్పయ్య, టిడిపి మండల కన్వీనర్ నరహరి, పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసీ హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మురళీ పంచాయతీ కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, ఉగ్గిరప్ప, నాగభూషణం, దాసరి రామాంజినేయులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. సీయం జగన్ చేస్తున్న రాక్షస పాలనతో విసిగి వేసారి పోయిన మేధావులైన పట్టభద్రులు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని.. అలాగే 2024 లో జరుగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైసీపీకి ఇంత కన్నా ఘోర పరిస్థితి వస్తుందని జోష్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వ విధి విధానాలతో విసిగి వేసారి పోయిన రాష్ట్ర ప్రజలు 2024 లో టిడిపి పట్టం కట్టి చంద్రబాబునాయుడు సీయం చేయడం ఖాయమని విజయోత్సవ ర్యాలీలో తెలియజేశారు.

## మడకశిర నుంచి భారీగా యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు


యువగళంల పాల్గొన్న దృశ్యం ఎస్సీ విభాగం నాయకులు

**అమరాపురం, మార్చి 18 ప్రభాత వార్త** : ఉమ్మడి శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు లో రెండవ రోజు శనివారం జరిగిన నారాలోకేష్ యువగళం పాదయ త్రలో నియోజకవ ర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి ల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమం నందు అమరాపురం మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, మండల కన్వీనర్ గణేష్, సీనియర్ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, మండల ప్రధాన కార్యదర్శి జయరాం, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్ యువనాయకులు కరిదాసనహట్టి కాంతరాజు, నవీన్‌కుమార్ తదితరులు తరలివెళ్లారు. అదే విధంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ తోపాటు ఎస్సీ విభాగానికి చెందిన అనేక మంది ముఖ్య నాయకులు యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు తీర్పు పట్ల హర్షం


సీనియర్ నాయకుడు మంజునాథ్

**అమరాపురం, మార్చి 18 ప్రభాతవార్త** : రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ర్వాష్టంలోని మేధావులు ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం తీర్పు ఇవ్వడం పట్ల టిడిపి సీనియర్ నాయకుడు అమరాపురం మండలం నాగోనపల్లి మంజునాథ్ హర్షం వ్యక్తం చేశారు. పట్టభద్రులు నిరుదోగ్య యువత రాష్ట్ర భవిష్యత్తును ఆలోచించి టిడిపి ఎమ్మెల్సీగా పోటి చేసిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచెర్ల శ్రీకాంత్, వేపాడు చిరంజీరావు లు విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీకి మేధావులు చుక్కలు చూపించారన్నారు. అనంతపురం జెఎన్‌టియూ పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి అధికారులపైన టిడిపి ముఖ్య నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాబోవు 2024 లో జరిగే శాసన సభ ఎన్నికల్లో మేధావులు తీర్పుతో తెలుగుదేశం పార్టీకి శుభ పరిణామనా న్నరు. మడకశిర నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ మరింత బలోపేతం కావడం తథ్యమన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 18 ప్రభాతవార్త** :నేటి సమాజంలో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కరస్పాండెంట్ బషీర్ సూచించారు. శనివారం బిసి కాలనీలోని శ్రీమేధ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్య పరంగా రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా పతకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సల్మాబేగం, ఉపాధ్యాయులు మహేశ్వర్‌రెడ్డి, సుమిత్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ అపహాస్యం

## - ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన యంత్రాంగం - దొంగోట్లు, డబ్బు, ప్రలోభాలతో మోసం - ఎన్నికల నిర్వహణపై న్యాయ స్థానానికి వెళ్తా - ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార యంత్రాంగం ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసి అడుగడుగునా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో నిలిచి కేవలం 169 ఓట్ల తేడాతో ఓటమి చెందిన ఆయన తాను ఓడిపోవడానికి ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యం దొంగ ఓట్ల నమోదు డబ్బు పంపకం వంటి విషయాలే కారణమని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ ప్రారం భమైనప్పటి నుంచి ఎన్నికల కమిషన్ ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతోందన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఓ ట్లను అర్హత లు, ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేకున్నా దరఖాస్తులను పరిశీలించకుండా ఓటరు జాబితాలో చేర్చారన్నారు. అన్ని విధాలా అర్హతలు ఉన్నా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లను వేలాదిగా తిరస్కరించారని, ఓటరు నమోదుకు చివరి తేదీలోగా నమోదు చేసుకున్నా ఎన్నికల కమిషన్ వాటిని పరిగణలోకి తీసుకోపోవడం ఓటర్ల హక్కును కాలరాయడమే అన్నారు. నకిలీ ఓట్లను తొలగించాలని ఎన్నికల కమిషన్‌కు, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా పెడచెవిన పెట్టారని ఆరోపిం చారు. పోలింగ్‌కు ముందు పలువురు అభ్యర్థులు డబ్బులు పంచుతూ, ప్రలో భాలు పెడుతున్నా సిబ్బంది వాటిని అడ్డుకోలేక పోయారన్నారు. ఇంటర్మి డియెట్ అధ్యాపకులకు పోలింగ్ రోజున పరీక్ష పత్రాలు తీసుకువచ్చే బాధ్య తలను అప్పగించి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోకుండా అధికా రులు అడ్డుకున్నారని చెప్పారు. ఓట్లను భద్ర పరిచే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రతా వైఫల్యాలు స్పష్టంగా కనబడ్డాయని, చిన్నపాటి గదిలో తూతూ మంత్రంగా తాళం వేసి సరైన భద్రత కల్పించలేక పోయారని, స్ట్రాంగ్ రూమ్‌లో ఎటు వంటి అనుమానాలకు తావివ్వకుండా చల్లే పౌడర్‌ను కడా చేయకపో వడం అనుమానా స్పదంగా ఉంద న్నారు. కౌంటింగ్ హాలులో ఇరుకైన ప్రదేశంలో టేబు ళ్లను వేసి ఓట్లు లెక్కించరని, ప్రతి రౌండ్ ముగిసిన తరువాత విరామం లేకుండా మిగిలిన రౌండుల ఓట్లను లెక్కించారన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో కూడా అధికారులు ఏక పక్షంగా వ్యవహరించి తన విజయానికి అడుగడుగునా అడ్డుపడ్డారన్నారు. రెండో ప్రాధాన్యత ఓటు లెక్కించే సమయంలో ఎలిమినేట్ అయ్యే ఒక్కో అభ్యర్థి ఓట్లను ఒక సారి లెక్కించాల్సి ఉండగా ఒకే సారి ముగ్గురు నలుగురు అభ్యర్థులను ఎలిమినేట్ చేసి వారి ఓట్లను లెక్కించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. స్వల్ప మెజార్టీ ఉన్న కారణంగా రీ కౌంటింగ్ చేయాలని తాను అభ్యర్థించిన ఎన్నికల సంఘానికి నివేది ంచి అనుమతి తీసుకుంటానని తెలిపి దాని గురించి పట్టించుకోకుండా ఫలితా లను ప్రకటించడం అన్యాయం అన్నారు. పలువురు విద్యాశాఖ అధికారులు కూడా తనకు విరుద్ధంగా వివరిస్తూ నిబంధనలను కాలరాశారన్నారు. ఎన్నికల కమిషన్, ఎన్నికల అధికారులు ఏక పక్షంగా వ్యవహరించి తనను ఓడించారని, ఉపాధ్యాయులకు రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును విస్మరించి ఎన్నికల ప్రక్రియనే అపహ్యాం చేస్తారన్నారు. వీరందరిపై న్యాయ పోరాటం చేసి అధర్మంగా జరిగిన ఎన్నికలను నిలుపుదల చేస్తానన్నారు. ఒకవైపు ప్రత్య ర్థులు డబ్బులు పంచుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నా వాటిని లెక్క చేయ కుండా తనకు ఓటేసిన ఉపాధ్యాయులం దరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎవరెన్ని మోసాలు చేసినా, ఎందరు అధికారులు వంచించినా చివరకు ధర్మ మే గెలుస్తుందని ఉపాధ్యాయులు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు.


ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

# భవిష్యత్తు టిడిపిదే - భూమిరెడ్డి విజయంపై టిడిపి శ్రేణుల సంబరాలు

పామిడి, మార్చి 18 ప్రభాతవార్త
టిడిపి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం చారి త్రాత్మకం అంటూ భవిష్యత్తు టిడిపిదేనని ఆపార్టీ తెలుగురైతు విభా గం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మి నారాయణరెడ్డి అభివర్ణించారు. శాసనమండలి ఎన్నికల్లో టిడిపి పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించటంతో శనివారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాల ముందు పెద్దఎత్తున బాణాసంచాను పేల్చిన టిడిపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీని చేపట్టి కేక్‌కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. అధికారపార్టీ డబ్బును పంపిణీ చేస్తూనే ఇతరత్ర తాయిలాలతో ప్రలోభపెడుతూ సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించినప్పటికీ పట్టభద్రుల ఓటర్లు మాత్రం వాటన్నింటికీ తలొగ్గకుండా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించటం శుభపరిణామం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వాకి పతనం ఖాయమైందని అందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు మూడుచోట్ల విజయకేతనం ఎగురవేయటమే నిదర్శనం అని తెలియజేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లోనూ తెలుగుదేశంపార్టీ ఇదే ఒరవడిని సృష్టించి విజయకేతనాన్నఇ ఎగురవేస్తుందని తద్వార చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రూరల్ కన్వీనర్ ము సలిరెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, రూరల్ క్లష్టర్ ఇన్‌చార్జ్ ఆదినారాయణ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, నాయకులు కరూరు శివశంకర్, కుమార్, టి.టి. రమణ్, శ్రీరాములు, రంగముని, తాడి పత్రి నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యుడు సోము, కృష్ణగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు.

# టి.డి.పి నాయకులు సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో రాయలసీమ పట్ట భద్రు ల కడప,కర్నూల్, అనం తపురం ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రాంగోపాలరెడ్డి వైసిపీ అభ్యర్థి వె న్నపూస రవీంద్రరెడ్డిపై విజయం సాదించిన ఆనందత్సో వంలో బు క్కరాయ సముద్రం మండల కేం ద్రంలో టిడిపి నాయకులు బాణ సంచారం కాలుస్తు, మిఠాయిలు తినిపిస్తు సంభరాలు చేసుకొన్నారు.ఇందులో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు,మాజి జడ్పిటీసి రామలింగారెడ్డి, అశోక్‌కుమార్,లక్ష్మి నారాయణ, కేశన్న, ఎస్.నారాయణస్వామి,పొడరాళ్ళ రవీంద్ర,నీలారెడ్డిపల్లి నరేంద్ర యాదవ్, జింకా శివా,చెదుళ్ళ నారాయణస్వామి, బాబయ్య, చితంబరి, తదితిరులు పాల్గొన్నారు.

# అకాల వర్షలతో రైతులకు తీవ్రనష్టం


అకాలవర్షాలకు నేలకొరిగిన అరటి పంట

బుక్కరాయసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల లోని శనివారం సాయింత్రం కురి సిన అకాల వర్షాలకు రైతుల్లో అపార నష్టం మిగిల్చింది. మండల ంలోని కొర్రపాడు,చెదుళ్ళ గ్రా మాల్లోని అరటి, మొక్క జొన్న, మామిడి, మెరప,ఇతర పంటలు నేలకొరిగి లక్షలాది రూపాయలు నష్టం జరిగింది.చేతికి అందిన పంట నష్టం జరగడంతో రైతులు చేసిన అప్పులు ఏలా తీర్చాలని ఆంధోళన చెందుతున్నారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని మండల రైతులు కోరుచున్నారు.నష్టపోయిన పంట లను సంబందిత అధికారులు పంటపొలాలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని మండల రైతులు కోరుచున్నారు.

# వడగండ్ల వర్షంతో రైతులకు కడగండ్లు

## అకాల వర్షంతో మండల వ్యాప్తంగా తీవ్ర పంట నష్టం - నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు


వర్షానికి నేలకొరిగిన మొక్క జొన్న పంట


వడగండ్ల ధాటికి నేలకొరిగిన వరి పైరు


తీవ్ర ఈదురు గాలులకు పడిపోం ున విద్యుత్ స్తంభాలు

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త
మండల వ్యాప్తంగా అకాల వర్షం కురవడంతో రైతులు తీవ్ర ంగా నష్టపోయారు. శనివారం సాయంత్రం మండల వ్యాప్తంగా ఉన్నట్టుండి తీవ్ర మైన ఈదురు గాలులు, వడగండ్ల వర్షం కుర వడంతో మొక్క జొన్న, సపోట, మామిడి, పత్తి, అరటి, మునగ, వరి, రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ముఖ్యంగా శింగనమల ఆయకట్టుకింద దాదాపు 2వేల ఎకరాలు వరి సాగు చేసిన రైతులు తీవ్ర నష్టపోయే పరిస్థితి నెలకొంది. వడగండ్ల ధాటికి పంటలు మొత్తం నేలకొరగడంతో రైతులు మాట్లాడుతూ.. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉన్న తాధికారులు, ప్రజా ప్రతినిధులు పంట నష్టపోయిన ప్రాంతాలను సందర్శించాలని వారు కోరారు. మండల పరిధిలోని శివపురం, గోవిందరాయునిపేట, జలాలపురం, శింగన మల, లోలూరు, రాచేపల్లి, జులా కాలువ, పెరవలి, చక్రాయుపేట, సలకం చెరువు, ఆనందరావుపేట, కొరివి పల్లి, ఆకులేడు గ్రామాలలో తీవ్రంగా పంటలను నష్ట పోయారు. విద్యుత్ స్తంభాలు సైతం ఈదు గాలుల దెబ్బకు నేల కొరిగి పోవ దంతో కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా తిరిగిప్రారం భించడానికి ఒకటి రెండు రోజులు సమయం పట్టనుందని ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్ తెలిపారు.

# ప్రమాదాల నివారణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## - గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలి - ధర్మవరం ప్రమాధ ఘటన దురదృష్టకరం - మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్

అనంతపురం అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త
ప్రమాదాల నివారపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చేందుకు సరిపడా బస్సులు లేక పోవడం వల్ల జిల్లాలో నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్య ంలో చోటు చేసుకున్న ధర్మవరం ప్రమాద ఘటన దురదృష్టకరమని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఆవేధన వ్యక్తం చేశారు. ఆటో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కూలీ పనులు చేసుకుని బత్తలపల్లి నుంచి ధర్మవరానికి వస్తున్న ఆటో మార్గం మ ధ్యలో ప్రమాదానికి గురై అందులో ప్రయాణి స ఉ తన్న ఆరుగురు కూలీలు మృతి చెందడం తనను కల చి వేసిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మె రుగైన రవాణా సౌకర్యం ఉంటే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవ న్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాల ను ఆదుకోవాలని, మెరుగైన ఆర్థిక పరిహారం అందించడంతోపాటు గాయపడిన ముగ్గురికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని టి.సి.వరుణ్ కోరారు.


టిసి.వరుణ్

# ప్రభుత్వ కళాశాల అటానమస్ స్వచ్ఛతా కార్యక్రమం


స్వచ్ఛతా కార్యక్రమంలో విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త
ప్రభుత్వ కళాశాల (అటానమస్, ఎన్ ఎస్ఎస్ ఎస్కెయూనివర్సిటీ, కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భ ంగా ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీధర్ రావ్‌లు మాట్లా డు తూ.. మనం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలంటే మనచుట్టూ పరిశుభ్రమైన పరి సరాలు ఉండాలని, అలా ఉంచుకో వడా నికి మన ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు సమాజంలో అనేక స్వచ్ఛతా కార్యక్రమా లు నిర్వహించాలని, అంతేకాకుండా ముందు మన చుట్టూ ఉన్న పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే కళా శాల ఆవరణంలో, ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వ హించి ఆర్‌టిసి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జయలక్ష్మి, సోమశేఖర్, బాలాజీ నాయక్, విష్ణుప్రియ, గురుమోహన్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుడు మృతి

ఆత్మకూరు, మార్చి 18 ప్రభాతవార్త
విద్యుత్ స్థంభం నుంచి కిందపడి విద్యుత్‌కార్మికుడు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని పి.సిద్దరాంపురం గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులుతెలిపిన వివరాలు ప్రకారం వడ్డిపల్లి గ్రామానికి వడ్డే పెద్దన్న (40)సంవత్సరాలు విద్యుత్ కార్మి కుడుగా కొన్ని ఏళ్ళుగా పనిచేస్తున్నాడు.విధి నిర్వహణలో భాగం గా పి.సిద్ద రాంపురం గ్రామంలో రంజిత్ అనే రైతుకు మంజూరైన విద్యుత్ లైన్‌ను ఏర్పాటుచేసే క్రమంలో విద్యుత్ స్థంభంను ఎక్కాడు.స్థంభంపై నుంచి విద్యుత్ తీగలును సరిచేసే క్రమంలో పట్టుతప్పి స్థంభంపై నుంచి కిందకు పడటంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు.మృతునికి భార్య,ఇద్దురు బాలికలు, ఒక్క కుమారుడు కలరు.ఆ కుటుంబ ంలో తీరని విషాదం నెలకుంది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.


మృతి చెందిన పెద్దన్న ( ఫైల్ ఫోటో)

# ఆత్మకూరులో టీడీపీ శ్రేణులు సంబరాలు


ఎమ్మెల్సీ విజయ సంబరాలుతో స్వీట్లు పంచుతున్న తెదేపా కార్యకర్తలు

ఆత్మకూరు, మార్చి 18 ప్రభాతవార్త
మండల తెలుగుదేశం కార్య కర్తలు, నాయకులు పశ్చిమ రాయ లసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రాం గోపాల్‌రెడ్డి ఘన విజయం సాధిం చడంతో తెదేపా నాయకులు సంబ రాలు నిర్వహించారు.ఈ సందర్భ ంగా బాణసంచా పేల్చి హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు కందుల ఓబుళపతి, అక్కు లప్ప,రాందాసు,గ్రామకమిటీ సభ్యులు బొమ్మయ్య,బాలకృష్ణ ఫ్యాన్స్ మండల అధ్యక్షులు పూల ఓబుళపతి,మెకానిక్ మహేష్,చికన్ వలీ,మండల రైతు సంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి,మాజీ వైస్ఎంపిపి పిల్లల ప్రతాప్,కురుబ వెంకటేసు,మండల తెలుగు యువత అధ్యక్షులు అంకె ఆనంద్,పెద లక్ష్మక్క, చెన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పాత డీఈవో ఆఫీసు మరుమత్తులకు చర్యలు

## భవనాన్ని పరిశీలించిన ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా విద్యాశాఖ పాలన రెండు కార్యాలయాల్లో కొనసా గుతుండటం వలన ఎదురవుతున్న సమస్యలపైన ఈనెల7న రెండు కార్యాల యాల్లో జిల్లా విద్యాశాఖ పాలన...! అనే శీర్షికతో వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కు మార్ స్పందించారు. వెంటనే డీఈవోకు ఫోన్ చేసి పాత డీఈవో ఆఫీసులోకి వెళ్ళడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డీఈవో యం.సాయిరాం కూడా పాత డీఈవో ఆఫీసు మరుమత్తులు లేదా నూతన భవనం నిర్మాణం కోసం ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ, ఆర్అండ్‌బి ఈఈకి లెటర్లు వ్రాయడం జరిగింది. అందులో భాగంగా ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ శివకు మార్ శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా కేంద్రంలోని కమలానగర్‌లో ఉన్న పాత డీఈవో ఆఫీసును పరిశీలిం చారు. ప్రస్తుతం ఉన్న బిల్డింగ్‌కి పైన స్లాబ్, మరుగుదొడ్లు, బిల్డింగ్ మొత్తం మరుమత్తులు, రంగులు వేయడానికి దాదాపు రూ.10 లక్షల నుంచి 15 లక్షలు ఖర్చు అవుతుందని, ఒకవేళ ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ మొత్తాన్ని పడగొట్టి ఆరు ఫ్లోర్లు బిల్డింగ్ నిర్మించడానికి దాదాపు రూ.4 కోట్లు ఖర్చు అవు తుందని ఈఈ తెలిపారు. కేవలం మరుమత్తు పనులు అయితే నెల రోజుల్లో పూర్తి చేస్తామని, ఒక వేళ కొత్త బిల్డింగ్ నిర్మాణం చేయాలంటే దాదా పు ఎడాదికి పైగా సమయం పడుతు ంద న్నారు. రెండు విధాలుగా ప్రతి పాదన లు తయారు చేపి విద్యా శాఖ ఉన్నతాధికారులకు పం పుతామని, ఏ పనులకు అనుమతి, బడ్జెట్ వస్తే ఆ పనులు ప్రారంభిస్తామని ఈఈ తెలిపారు. ఈ కార్యమ్రకంలో డిఈ రమణారెడ్డి, ఏఈ రాజశేఖర్‌రెడ్డి, విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.


పాత డీఈవో ఆఫీసును పరిశీలిస్తున్న ఈఈ శివకుమార్

# సోషియల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు

## - అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీర్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 18 ప్రభాతవార్త
కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాల వెల్లడి తర్వాత అన్ని వర్గాల ప్రజలు సంయమనంతో వ్యవహరిం చాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ ప్రక్రియ యావత్తు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికల నయిమ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారన్నారు. సోషల్ మీడియా వేదికగా పుకార్లు వ్యాప్తి చేయడం, పరస్పర దూషణలు చేసుకో వడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. పోలీసులతో సహకరించండి, జిల్లాను ప్రశాంతంగా ఉంచడంలో అన్ని వర్గాల ప్రజలు దోహద పడాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**విజయోత్సవ ర్యాలీలు నిషేధం :** అనంతపురం జెఎన్‌టియులో శనివారం మూడవ రోజు కొనసాగుతున న కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ, కౌంటింగ్ హాలులోని పరిస్థితులను జిల్లా ఎస్పీ పక్కీర్ప కాగినెల్లి సమీక్షించార. జెఎన్‌టియు వద్దే ఉంటూ నిరవదికంగా బందోబస్తు, భద్రతా చర్యలను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రం, పరిసరాలలో భారీ బందోబస్తు నిర్వహించారు. కట్టుదిట్టమైన 4 అంచెల భద్రతను సమీక్షించి పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఏ.హనుమంతు( ఏఆర్) డిఎస్పీలు జి.ప్రసాద్‌రావు, ఆర్ల శ్రీనివాసులు, ఎస్. మహబూబ్ బాషా, విఎన్ కె.చైతన్యల ఆధ్వర్యంలో సిబ్బంది భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.


కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ


కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుపై సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన పట్టభద్రు లకు తెలుగు మహిళ నగర అధ్య క్షురాలు విజయ శ్రీరెడ్డిప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలియజేశారు. శని వారం టిడిపి అభ్యర్థి విజయాన్ని పురస్కరించుకుని 42 డివిజన్‌లో టిడిపి శ్రేణుల మధ్య గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఘన విజయం సాధజంచిన టిడిపి రాబోయే శాసనసభ ఎన్నికల్లో కూడా టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమీ వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో వైసిపి ప్రభుత్వం పతనం ప్రారంభమైందని పేర్కొ న్నారు. గెలుపు సంబరాల్లో జై టిడిపి జై చంద్రబాబునాయుడు అని నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు విజ యశ్రీరెడ్డి 42వ డివిజన్ అధ్యక్షురాలు బోయ రాము 42 డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి బూత్ కన్వీనర్లు రామాంజినేయులు, మెడికల్ బాబా, కురుబ సంజీవ్ కుమార్, సత్యశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌చౌదరి, రవి, కార్యకర్తలు పాల్గొన్నా రు. స్థానిక టిడిపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. 42వ డివిజన్‌లో టిడిపి కార్యకర్తలు పండగ చేసుకున్నారు.

# రానున్నది టిడిపి ప్రభుత్వమే

## - తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి


విక్టరీ సంకేతం చూపుతున్న టీడీపీ నేతలు

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త
రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా విజయవం సాధించిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా బాణాసంచా లు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దేగల కృష్ణ మూర్తి మాట్లాడుతూ.. ఎమ్మె ల్సీ ఎన్నికలు కేవలం ప్రారంభమేనని, రానున్న సాధారణ ఎన్నికల్లో తెలు గుదేశంపార్టీ ప్రభంజనం వీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల నరసింహులు, నాగముని, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, ఎస్సీ సెల్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన టీడీపీ నేతల గెలుపు సంబరాలు


అంబరాన్నంటిన టీడీపీ నేతల గెలుపు సంబరాలు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి శనివారం విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు శింగనమల మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీని వాసులు మొదటగా డా.బిఆర్. అంబే ద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి టిడిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, సి.వెంకటేష్, శ్రీనివాసులు గౌడ్, ఎం.ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, ముంతా వెంకటేష్; రాజా బాబు, జడేజా, గడ్డం నారాయణ, నల్లప్ప, శంకర్ నారాయణ, బండి పరుశు రామ్, మహ్మద్ గౌస్, నరసింహ, శీన, నారాయణ స్వామి, బెస్త నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, ఆకులేడు ప్రసాద్, ప్రసాద్‌నాయక్, నవీన్, రంగస్వామి, పుల్లయ్య, నరేష్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు ఇంటర్ పరీక్షలకు 637 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త
ఇంటర్మిడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం నాలుగో రోజు ఎజరిగిన పరీక్షకు 637 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 99 పరీక్ష కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 29972 మంది విద్యార్థులకు 29335 మంది మాత్రమే హాజరయ్యారు. మిగిలిన విద్యార్థులు 637 విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్ఐఓ సురేష్ బాబు తెలిపారు. పరీక్ష కేంద్రాలను సిట్టింగు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డీఈసీ మెంబర్లు, హై పవర్ కమిటీ సభ్యులు తనిఖీ చేశారు.

# పట్టభద్రులు మీకు జోహార్లు....మీ ఓట్లుతో టిడిపిలో కొత్త జోష్

## - ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయబావుటాను పడిలేచిన తరంగంలా ఎగురువేశారు - రాష్ట్రానికి పూర్వవైభవం చంద్రబాబు సారధ్యంలోనే సాధ్యం - స్పష్టం చేసిన మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 18, ప్రభాతవార్త : పట్టభద్రులు మీకు జోహార్లు అంటూ మీరు వేసిన ఓట్లు టిడిపిలో కొత్త జోష్ నింపిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వారికి నమస్సుమాంజలులు అంటూ కొనియాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టి పడిలేచిన తరంగంలా తెలుగుదేశం జెండాను ఎగురువేశారని పల్లె ఉద్వేగ భరితంగా పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థుల విజయం జగన్ పాలనకు చెక్ పెట్టినట్లుగా ఆయన అభివర్ణించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించినందుకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ బాణా సంచాపేల్చి టిడిపి నాయకులు, కార్యకర్తలతో మమేకమై సంబరాలు నిర్వహించి ఎంతో ఉద్వేగ భరితంగా ఆనందంగా ఆ విజయ క్షణాలను పాలుపంచుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి పల్లె మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేక కారణంగానే అధికార పార్టీని చిత్తుచిత్తుగా ఓడించార న్నారు. చంద్ర బాబు అధికారంలోకి వస్తేనే పురోగమణ దిశగా దూసుకు పోతుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లింపులు అందుతాయన్న విశ్వాసంతో నమ్మకంతో పట్టభద్రులు టిడిపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. టిడిపి పట్టభద్రుల అభ్యర్థుల విజయంతో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపుకు నాందిపలికి నట్లేనన్నారు. వైసిపి నాయకులు ఎన్నికల్లో డబ్బు, మద్యం ఎరగా వేసినా బెదిరింపులు, దౌర్జన్యా లు చేసి దొంగ ఓట్లు వేయించినా పట్టభద్రుల ఎన్ని కల్లో టిడిపి గెలుపును అడ్డుకోలేకపోయారన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు ఏ మాత్రం చెక్కు చెదరకుండా పట్టభద్రులు చూపిన తెగువకు శిరస్సు వంచి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నా మన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవు తున్నా 2.30 లక్షల ఉద్యో గాలు ఇస్తానన్న హామీకి కేరాఫ్ అడ్రస్ ఎక్కడో ముఖ్యమంత్రి సంజా యిషీ ఇవ్వాలని పల్లె డిమాండ్ చేశారు. యువతకు ప్రతి సంవత్సరం జనవ రిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తా మని యువతను మభ్యపెట్టాం న్నారు. జగన్ పాలనలో రైతులు, కార్మికులు, యువత, అన్ని వర్గాలు విసిగి వేసారి పోయారని అన్ని వర్గాలు అధికార పార్టీని ఇంటికి సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇం దుకు నిదర్శనంగా నిలిచాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తు న్నాన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ జయచంద్ర, నాయ కులు బడిశం రామాంజినేయులు, కొండే ఈశ్వరయ్య, జాకీర్, చంద్రశేఖ ర్‌రెడ్డి, నిజాం, జయచంద్రారెడ్డి, ఆంజనేయులు, రామచంద్ర, షబ్బీర్, అంజి న్‌రెడ్డి, రంగారెడ్డి, ఆరీఫ్‌ఖాన్, షాను, కంచిసురేష్; మీ సేవ సుధాకర్, కొత్త సుధాకర్‌రెడ్డి, నాగరాజు, అంజినప్ప, కుమార్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తు పల్లె

# జగన్ ప్రభుత్వ హయాంలో ఛిద్రమైన రైతుల బతుకులు

## - జగన్‌పాలనలో రైతుల సంక్షేమానికి ముసురుకున్న అమావాస్య చీకట్లు - నిండు పున్నమిలా వెలుగు జిలుగులు విరజిమ్మాలంటే చంద్రబాబు సారధ్యమే రాష్ట్ర ప్రజలకు శరణ్యం - యువగళం పాదయాత్రలో రైతుల ముఖాముఖి కార్యక్రమంలో స్పష్టం చేసిన నారా లోకేష్

కదిరి, మార్చి 18 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే తమ ధ్యేయం అన్న నినాదంతో గద్దెనెక్కిన అధికార పార్టీ అధినేత పాలనలో రైతుల బతుకులు ఛిద్రమై పక్క రాష్ట్రాలకు ఉపాధి నిమి త్తం రైతు కుటుంబాలు వలసలకు వెళ్లిపోతున్నాయి. టిడిపి జాతీయ కార్య దర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఈ సందర్భ ంలో శనివారం లోకేష్ చేపట్టి న యువగళం పాద యాత్ర చిత్తూరు జిల్లాలో 560 కిలోమీరట్లు ముగిం చుకుని సత్యసాయి జిల్లాలోకి చేరుకుంది. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ పరిధజలోని చీకటి మానెపల్లి నుంచి 9.15 గంటలకు లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రారం భమైంది. ఎక్కడ చూసినా మహిళలు, ప్రజలు మంగళ హారతులతో ఘన నీరాజనాలు పట్టగా లోకేష్ పాదయాత్ర జన ప్రభం జనంలా కొనసాగింది. ఈ సందర్భంగా తనకల్లు మండలంలోని గంగసాని పల్లిలో టమోటా సాగు చేసిన రైతులు నారా లోకేష్‌ను కలిసి సమస్యల తోకూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన టమోటా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ రైతులను ఉద్దేశించి మాట్లా డుతూ.. జగన్ పాలనలో రైతుల సంక్షేమానికి అమావాస్య చీకట్లు ముసురుకుని గాడాంధకారంలో కొట్టు మిట్టాడుతున్న పరిస్థితిని కల్పించారన్నారు. రాష్ట్రానికి నిండు పున్నమిలా వెలుగులు విరజిల్లాలంటే చంద్రబాబు పాలనే రాష్ట్రప్రజలకు శరణ్యం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వారి సంక్షేమమే పరమావధిగా మాజీ ముఖ్యమంత్రి పని చేశారన్నారు. కదిరి నియోజక వర్గంలో అధిక శాతం రైతులు టమోటాసాగు చేసి జీవనం సాగిస్తున్నారని తన పాదయాత్రలో గమనించా మన్నారు. టిడిపి హయాంలో మలిచింగ్ పేపర్‌కు రూ.16,500, కట్టెలకు ఎకరానికి 10వేలు సబ్సిడిపై ట్రేలు, 90 శాతం సబ్సిడిపై డ్రిప్ పరికరాలు అందించి, రైతులను ఆదుకు న్నది తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఇచ్చిన అన్ని ంటినీ ఎత్తివేసి రైతుల జీవన ప్రమాణాలను రోడ్డున పడేశారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే టమోటా రైతులకు రాయితీలను పునరుద్ధరిస్తామన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచి 3,500 కోట్ల ధరల స్థిరీకరణనిధితో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న పెద్ద మనిషి వాటిని పూర్తిగా విస్మరించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇతని అసమర్థ పాలన కారణంగా రాయలసీమ రైతులు సాగు చేసిన టమోటాకు కనీస ధర లేక రోడ్లపైనే టమోటాను పడవేసే దుస్థితి కల్పించారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చాక టమోటా రైతులను అన్ని విధాలా రాయితీలనుకల్పించి వారిని ఆదుకుంటామన్నారు.


లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న టమోటా రైతులు


పాదయాత్రలో జన ప్రభంజనం

# జిసిడివో నిర్లక్ష్యం...కలెక్టర్‌కి నోటీసు

## యల్లనూరు కేజీబీవీలో మత ప్రచారంపై చర్యలు తీసుకోకపోవడమే కారణం ఇప్పటికే జీసీడీవో నియామకంపై విచారణ చేసిన అప్పటి ఇన్‌చార్జ్ డీఈవో దాదాపు రెండు నెలలు కావస్తున్న చర్యలు శూన్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 19 ప్రభాతవార్త

కేజీబీవీల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ చేసి, ఏదైనా ఘటన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు ఫైల్ పంపాల్సిన బాధ్యత జిసిడివోదే. కానీ ఆ జిసిడివో ఓ కేజీబీవీలో మత ప్రచారం జరిగినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో డిల్లీలోని ఎన్‌సిపిసిఆర్ జిల్లా కలెక్టర్‌కి నోటీసు జారీ చేసింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని యల్లనూరు కేజీబీవీలో గత ఎడాది క్రైస్తవ మత ప్రచారం జరిగింది. ఈ ఘటనపై అప్పట్లో పత్రికల్లో కూడా కథనాలు వచ్చాయి. ఆ కథనాలపై సమగ్రశిక్ష అధికారులు తూతూమంత్రంగా విచారణ చేసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్నారు. అయితే ఈ ఘటనపై జిసిడివో నిర్లక్ష్యం చేయడం వలన ఎన్‌సిపిసిఆర్ నుంచి జిల్లా కలెక్టర్‌కి దాదాపు పది రోజుల క్రితం నోటీసు వచ్చింది. ఆ కేజీబీవీలో మత ప్రచారం జరిగితే ఎలాంటి చర్యలు తీసుకున్నారో గడువులోపు తెలపాలని నోటీసులో పేర్కొన్నారు. ఇదే ఘటనపై జిల్లా కలెక్టర్ కూడా జీసీడీవోకి వారం క్రితం షోకాజ్ నోటీసు జారీ చేసింది.

**జీసీడీవో పోస్టుకు అనర్హులు :**

జీసీడీవో పోస్టుకి మహిళా హెచ్ఎం లేదా ఎంఈవో అర్హులు. కానీ ప్రస్తుతం అనంతపురం జిల్లా జీసీడీవోగా పనిచేస్తున్నది స్కూల్ అసిస్టెంట్. ఈమె ఉమ్మడి అనంతపురం జిల్లా సోమందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ దాదాపు రెండేళ్ల క్రితం అప్పటి డీఈవో,ఏపీసీ జిల్లా కలెక్టర్‌ని పక్కదారి పట్టించి జీసీడీవోగా నియామించారు. ఆ పోస్టుకు ఆమె అనర్హులని తెలిసినా కూడా జీసీడీవోగా నియామించడం వెనుక అంత్యమేమిటో అధికారులకే తెలియాలి. అయినా కూడా ఆమె ఆ పోస్టుకి అనర్హులయినప్పటికీ నేటికి ఆ పోస్టులో కొనసాగుతుండటం గమనార్హం.

**జీసీడీవో నిర్లక్ష్యం....పలు కేజీబీవీల్లో ఘటనలు :**

గత ఎడాది డిసెంబర్‌లో శింగనమల కేజీబీవీలో రెండు సార్లు ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల్లో పలువురిని ఉద్యోగం నుంచి తొలగించారు. మరి కొందరిని బదిలీ చేశారు. అలాగే గుంతకల్లు కేజీబీవీలో భోజనం బాగలేదని తనిఖీలకు వెళ్ళిన కోర్టు అధికారులకు విద్యార్థులు చెప్పడంతో కోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి డీఈవో, ఏపీసీతో పాటు మరి కొందరికి నోటీసులు జారీ చేశారు. అలాగే గత ఎడాది అక్టోబర్‌లో రామగిరి కేజీబీవీ ఉద్యోగులు డ్యూటీ ఎగొట్టి పేరూరు డ్యాంకి టూరు వెళ్ళడం జరిగింది. అలాగే కదిరి కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి బాల్య వివాహం చేయడం జరిగింది. అదే విధంగా గుమ్మగట్ట కేజీబీవీలో ఓ విద్యార్థిని వద్ద తాళిబొట్టు, ఇతర పెళ్లి సామాగ్రి లభించాయి. ఇలా చెప్పుకుంటూపోతే చాలా ఘటనలే వున్నాయి. నిత్యం కేజీబీవీలను పర్యవేక్షణ చేసి ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత జీసీడీవోదే. కానీ ఆమె కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో ఈ విధంగా ఘటనలు చోటు చేసుకున్నాయి.

**జీసీడీవోపై విచారణ చేశారు..చర్యలు మరిచారు :**

జీసీడీవో నిర్లక్ష్యం వలన ఇటీవల పలు కేజీబీవీల్లో పలు ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈనేపథ్యంలో జీసీడీవోపై చర్యలు తీసుకోవాలని రెండు నెలల క్రితం పలు విద్యార్థి, ప్రజా సంఘాలు స్పందనలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ స్పందించి గత ఇన్‌చార్జ్ డీఈవో (ఆర్జేడీ) వెంకట క్రిష్ణారెడ్డితో విచారణ చేయించారు. విచారణ నివేదికను కూడా జిల్లా కలెక్టర్‌కు అప్పుడే అందజేశారు. కానీ ఇంత వరకు జీసీడీవోపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తన పోస్టుకి అనర్హులయినప్పటికీ కొనసాగుతున్న జీసీడీవోపై చర్యలు తీసుకోవాలని, అర్హులైన మహిళా హెచ్ఎం, ఎంఈవోలనే జీసీడీవోగా నియామించాలని పలు విద్యార్థి, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచిచూడాల్సిందే.

# ఫలించని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రాంగం

( మొదటి పేజీ తరువాయి ) ఈ ఫలితాలు వచ్చాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గమనించి అయినా రాబోయే ఎన్నికలకు వైసీపీ దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ సీనియర్ నాయకులే అభిప్రాయ పడుతున్నారు.

**ఐక్య కూటమి ఏర్పాటు టిడిపికి లాభం చేకూర్చిందా..? :**

రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటీ చేయగా టీడీపీ ఇతర వామపక్ష పార్టీలను టీచర్స్ సంఘాలను కలుపుకుని ఐక్య కూటమిగా ఎన్నికల బరిలో దిగాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతో పిడిఎఫ్ నాయకులు, సిపిఐ నాయకులు నేరుగా చర్చలు జరిపారు. చర్చల అనంతరం టీడీపీ వారు టిడిపి అభ్యర్థికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి రెండో ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కు వేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పిడిఎఫ్ వారు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్‌కు అభ్యర్థులకు వేసుకుని రెండో ప్రాధాన్యత ఓటును టిడిపికి వేయాలని టీడీపీ, పిడిఎఫ్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ ఐక్య కూటమితో ఒప్పందం పిడిఎఫ్ అభ్యర్థులకు పెద్దగా ప్రయోజనం లేక పోయినా పిడిఎప్ మద్దతు దారులు వేసిన రెండోప్రాధాన్యత ఓట్ల వల్ల టిడిపికి మేలు జరిగిందన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు ప్రభావం కూడా టిడిపికి ప్లస్ అయిందని పరిశీలకులు భావిస్తున్నారు. జనసేన కూడా ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను టీడీపీ గెలుచుకోవడంతో ఆ పార్టీలో సంబరాలు జరుపుకుటున్నారు. వైసీపీలో కొంత నిరుస్తాహం కనిపిస్తోంది. మా పార్టీ నేతలు దిద్దుబాటు చర్యలు ఇప్పటికైనా చేపట్టాలని వైసీపీ నాయకులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానాల్లో టిడిపి అభ్యర్థి గెలవడంతో అనంతపురంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

# టిడిపిది అనైతిక విజయం

( మొదటి పేజీ తరువాయి ) ప్రక్రియలో కొందరు అధికారులు టిడిపికి అనుకూలంగా వ్యవహరించి తమ ఓట్లను టిడిపి ఓట్లలో కలిపివేసి టిడిపి అభ్యర్థి గెలుపునకు సహకరించారన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో 8వ రౌండ్ కౌంటింగ్‌లో దీనిని గుర్తించి అభ్యంతరం వ్యక్తం చేయగా పొరపాటు జరిగిందని స్వయంగా జిల్లా కలెక్టర్ పొరపాటు జరిగిందని రాత పూర్వకంగా అంగీకరించారన్నారు. కేవలం 8వ రౌండ్‌లోనే కాకుండామిగతా రౌండ్లలో కూడా ఇదే విధంగా జరిగిందని రీ కౌంటింగ్ నిర్వహించాలని, తాము చేసిన అభ్యర్థనను ఎన్నికల అధికారి అంగీకరించక పోవడం దురదృష్టకరమన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో జరిగి అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. అదే విధంగా మొదటి ప్రాధాన్యత ఓట్లలో తమను ఆదరించి స్పష్టమైన మెజార్టీని తనకు అందించి ఓటర్లు తమకు అండగా నిలిచారన్నారు. కేవలం పిడిఎఫ్, బిజెపిలతో అనైతిక పొత్తుతో టిడిపి అభ్యర్థి గెలుపొందారని, నైతిక విజయం తమదేనన్నారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయ ని, రీ కౌంటింగ్ నిర్వ హించాలని, ఉయ్ వాంట్ జస్టిస్ అం టూ పెద్ద ఎత్తున వైసీపీనేతలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైసిపి నగరాధ్యక్షులు చింత సోమ శేఖర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నేత పెన్నో బిళేసు, విద్యార్థి సంఘం నేత చంద్ర శేఖర్‌యాదవ్, వైసీపీ నాయకులు చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.


రీ కౌంటింగ్ చేయాలంటూ నినాదాలు చేస్తున్న వైసీపీ నేతలు

# రైతుల ఆశలపై కడగండ్లు

## - వందలాది ఎకరాల్లో పంటలు నష్టం - లబోదిబోమంటున్న అన్నదాతలు

పుట్లూరు, మార్చి 18 ప్రభాతవార్త

ఆరుకాలం శ్రమించి పంటలు చేతికివచ్చి తమ బాధలు తీరుతాయని గంపెడు ఆశతో వున్న అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతుల పంటలు వర్షార్పణం అయ్యాయి. మండల వ్యాప్తంగా అరటి, మొక క్కజొన్న, చీనీ పంటలను విస్తారంగా సాగుచేశారు. శనివారం సాయంత్రం ఒక్కసారిగా వడగండ్లతో పాటు ఈదురు గాలులు వీయడంతో పంటలన్నీ నేలపాలై భారీ నష్టం జరిగింది. ఈ ఏడాది మొక్కజొన్న, అరటిపంటలకు ధర బాగా పలక డంతో మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంటలను సాగుచేశారు. తీరా పంటకోత సమయంలో అకాలవర్షంతో పంటన్నీ నేలకొరిగాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మడ్డిపల్లిలో నెలకొరిగిన అరటిపంట

# తెలుగుదేశం పార్టీలో ఆనందహేల

( మొదటి పేజీ తరువాయి ) దాదాపు 400 ఓట్ల దాకా టిడిపి అభ్యర్థికి మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత పిడిఎప్ అభ్యర్థి పోతుల నాగరాజు ఓట్లు లెక్కించినప్పుడు అనూహ్యంగా తెలుగుదేశం పార్టీకి దాదాపు 7వేల ఓట్లు వచ్చాయి. దీంతో చివరకు 7543 ఓట్లతో టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిపై గెలిచినట్లు అయింది. రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు టిడిపి పోటీ చేసి మూడింటినీ విజయం సాధించడం విశేషం. టీచర్స్ ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లోనూ వైసీపీ విజయ గెలిచి కొద్ది ఓట్ల తేడాతో బయటపడినట్లు అయింది. ఇదిలా ఉండగా ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని మళ్లీ లెక్కించాలని వైసీపీ ఫిర్యాదు చేసినప్పటికీ, ఓట్ల లెక్కింపు కేంద్రం బయట నిరసన వ్యక్తం చేసినప్పటికీ అధికారులు ఫలితాన్ని ప్రకటించారు. కాగా ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పా ర్థసారధి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు తదితర నా యకులు ఓట్ల లెక్కింపు కేంద్రంలో టీడీపీ తరుపున పర్యవేక్షించారు.


కడప టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వస్తున్న రాంగోపాల్‌రెడ్డి

# పివికెకె ఐటిలో కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేట, అనంతపురంలో పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిం చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, కళాశాలకు మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో నేడు పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో నేడు పివికెకె ఇంజినీరింగ్ కళాశాల ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల పూర్వ విద్యార్థుల ద్వారా ప్రభుత్వ విద్యార్థులు కళాశాల విద్యాభ్యాసం తరువాత నిజజీవితంలో ఎదురయ్యే సవాళ్లు, వాటి కోసం తాము తీసుకున్న నిర్ణయాలు, వాటి యొక్క తీపి-చేదు అనుభవా లు, వారి సలహాలు, సూచనలు, వారివారి సంబంధిత రంగాలపై, దాని లోతుపాతులపై పూర్తి స్థాయి అవగాహన పొందేందుకు, సామూహిక సంబంధాలను మెరుగుపర్చుకోవడానికి దోహదపడుతుందని, ఒకే విధమైన ఆసక్తులు కలిగిన విద్యార్థులంతా కలిసి తమ జీవితంలో పూర్తి ఉత్సాహంతో విజయమార్గంలో పయనించడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. తరువాత సెమినార్లు, వర్క్‌షాపులు, సామాజిక కార్యక్రమాలతో సహా అనేక రకాల కార్యకలాపాలు నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కలుసుకున్న అనంతరం ఆ నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకే వేదికపైకి చేరుకుని జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. కొందరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా, మరికొందరు వ్యాపార రంగంలో, ఉపాధ్యాయులుగా, పోలీసు వృత్తిలో, మరికొందరు వ్యవసాయధారులుగా స్థిరపడ్డారు. వాళ్లంతా ఒక చోట చేరి ఆలింగనం చేసుకుంటూ సంతోషంతో ఉప్పొంగిపోయారు. ఒకరినొకరు పరిచయాలు చేసుకుంటూ, ఆటపాటలు సామూహిక భోజనాలు చేసి ఒకరి కష్ట సుఖాలు మరొకరు పంచుకున్నారు. తాము ఎప్పటికీ కలిసి ఉండాలని, తమ స్నేహం నేటి యువతకు ఆదర్శంగా ఉండాలని, కష్ట కాలంలో అందరం తోటివారికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాధ్యతా యుతమైన పౌరులుగా, తల్లిదండ్రులుగా తమ పిల్లలకు నైతిక విలువలు, బాధ్యతాయుత ప్రవర్తన అలవడేలా పెంచాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల మధ్య సత్సంబంధాలు పెరిగేందుకు పూర్వ విద్యార్థుల సమ్మే ళనం వంటి కార్యక్రమంలో ఎంతో దోహదపడుతాయని వివరించారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, ఏట మనోహర్‌రెడ్డి, ఆలమ్ని ఇంచార్జ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలోని దృశ్యాలు

# అలుపెరుగని యోధుడిలా జన ప్రభంజనం నడుమ సాగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర

( మొదటి పేజీ తరువాయి ) జన ప్రవాహంతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అలుపెరుగని యోధుడిలా జాతీయ రహదారిపై పాదయాత్రతో నడుచుకుం టూ వెళ్తూ ప్రజలతో మమే కమై వారి సమస్యలను వింటూ ముందుకు సాగారు. మాజీ ఎమ్మెల్యేలు అత్తారు చాంద్‌బాషా, కందికుంట వెంకట ప్రసాద్‌ల ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు ముఖ్యంగా తెలుగు మహిళా నాయకురాళ్లు నారా లోకేస్ తో అడుగులో అడుగు వేసి ముం దుకు సాగారు. ఈ సందర్భంగా కొక్కంటి క్రాస్‌లోని బసినే వారి పల్లి వద్ద నారా లోకేష్ బలిజ సామాజిక వర్గం వారితో ముఖా ముఖి నిర్వహించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి అధికా రంలోకి వస్తే బలిజలకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామ న్నారు. వారి సంక్షేమాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తా మని భరోసా కల్పించారు. అలాగే కొక్కంటి క్రాస్‌లోని గిరిజనులతోకూడా ఆయన ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు బికెటి భూములను పంపి ణీ చేయాలని, తమ గిరిజన తాం డాలలో ఆలయాలు నిర్మించాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లను పంపిణీ చేయాలని కోరారు. ఇందుకు ఆయన స్పందించి, మీ గిరిజన ప్రాంతాల్లో అర్హులైన ప్రతిరైతుకు భూ పంపిణీ చేస్తామని, ఆల యాలను కూడా నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఇప్పటికే 6 లక్షల పింఛన్లు తొలగించారని మరో 6 లక్షల పింఛన్ల తొలగింపుకు రంగం సిద్ధం చేశారని వారు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. అయితే అలా ఎన్నటికీ జరగదని, అలాంటి అధర్మ కార్యకలా పాలకు అధికార పార్టీ పూనుకుంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఆయన హెచ్చరించారు. అనంతపురం జిల్లాలో పరిశ్ర మలను స్థాపించకుండా ప్రస్తుత ముఖ్యమంత్రి జిమ్మిక్కులు చేస్తూ వాటిని కారు చౌకగా తమ బంధు వర్గాలకు, తమ అనుచర గనాలకు దారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కియా కంపెనీ తోపాటు పలు పరిశ్రమలను తీసుకురాగా, హంద్రీనీవా సుజల స్రవంతి ద్వా రా ఈ ప్రాంత రైతులకు తాగునీరు, సాగునీరు అందించిన ఘనత చంద్ర బాబుకు దక్కిందన్నారు. ముఖాముఖి అనంతరం 1.30 గటల సమయంలో భోజన విరామం తీసుకున్న పిమ్మట తిరిగి 3:29 గంటలకు పాదయాత్ర యదావిధిగా కొనసాగింది. ఈ యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, సవితమ్మలు లోకేష్‌తో మమేకమై ఆయన వెంట నడిచారు.


దివ్యాంగునితో మమేకమై మాట్లాడుతున్న నారా లోకేష్


నారా లోకేష్ ముఖాముఖిలో పాల్గొన్న గిరిజన మహిళలు